తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ మంగళవారం, 25 జూన్ 2024 పేజీ-12

## మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం

### ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జూన్24:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర ఎంతో కీలకమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు – సమ్మిళిత అభివృద్ధి' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు వ్యాపారాల్లో తోడ్పాటునందిస్తామని తెలిపారు. వాళ్లు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తోందని శ్రీధర్‌బాబు చెప్పారు. అందులో మహిళా పారిశ్రామికవేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. పారిశ్రామిక విధానంలో భాగంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ఏర్పాటు చేస్తామన్నారు. ఓఆర్ఆర్ లోపల ఐటీ కంపెనీలకు ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు పరిధిలో పరిశ్రమలు, మిగతా ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తామని శ్రీధర్‌బాబు వివరించారు.

## సింగరేణి రక్షణకు కిషన్‌రెడ్డి చొరవచూపాలి

### లేదంటే పరిరక్షణకు ఉద్యమిస్తాం: కోదండరామ్



హైదరాబాద్,జూన్24: ఇందిరా గాంధీ బొగ్గు తవ్వకాలను జాతీయం చేసిందని టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. సింగరేణి ఎంతో సమర్థవంతంగా బొగ్గు తవ్వకాలు చేస్తోందని అన్నారు. వేలం వేయడం కంటే సింగరేణి నుంచి ఆదాయం ఎక్కువగా వస్తుందని చెప్పారు. సింగరేణి ఉత్తర తెలంగాణకు గుండెకాయ లాంటిదన్నారు.

మిగతా 2లో..

## గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకున్నారు

### ఆనాడొక నీతి.. ఇప్పుడొక నీతా?

### బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ షబ్బీర్ అలీ

హైదరాబాద్,జూన్24: గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యలేను గంపగుత్తగా బిఆర్ఎస్‌లో చేర్చుకున్నప్పుడు నీతి సూత్రాలు ఏమయ్యాయని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రశ్నించారు. ఆనాడు నిస్సిగ్గుగా చేరికలను ప్రోత్సహించి ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడాన్ని భారాస నేతలు తప్పుపడుతున్నారని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆక్షేపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను గతంలో భారాస చేర్చుకోలేదా అని ప్రశ్నించారు. శాసనసభలో భట్టి విక్రమార్కకు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేసింది మీరు కాదా? అని నిలదీశారు. శాసనమండలిలో తనకు ప్రతిపక్ష నేత హోదా తొలగించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారాస పార్టీ కార్యాలయం కోసం 11 ఎకరాలు ఎందుకు..కార్యాలయం ఉన్న భూమిని ప్రభుత్వం తీసుకోవాలి. కోకాపేటలో భారాసకు ఇచ్చిన భూముల్ని వెనక్కి తీసుకొని వేలం వేయాలి. వేలం వేసిన డబ్బులు రుణమాఫీకి ఉపయోగించాలి. భారాస ఖతం అయ్యింది అని షబ్బీర్ అలీ వ్యాఖ్యానించారు.




# వ్యతిరేఖ స్వరం

### ఉమ్మడి జిల్లాలో నేతల చేరికలపై సర్వత్రా ఉత్కంఠ

### అనూహ్యంగా పోచారం, సంజయ్‌లో చేరికలు

## సంజయ్ చేరికను జీర్ణించుకోలేకపోతున్న జీవన్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. అనూహ్యంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరగా, తరవాత జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ రెండు కూడా ఊహించని ఘటనలు కావడంతో ఉమ్మడి నిజామాబాద్‌లో అంతా ఆశ్చర్యానికి గురవుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. బాన్స్ వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరికతో నేతల క్యూ మొదలైంది. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పకున్నారు. అయితే తనకు తెలియకుండానే సంజయ్ కుమార్‌ను పార్టీలో ఎలా చేర్చుకుంటారని సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహంతో ఉన్నారు.

నిజామాబాద్,జూన్ 24 : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే జీవన్ రెడ్డి ఇంట్లో ముఖ్య నేతలు సమావేశం అయ్యారు. పార్టీలో సంజయ్ కుమార్ చేరిక అంశం గురించి చర్చించారు. సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని జీవన్ రెడ్డి వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీనియర్ అయిన తనకు తెలియకుండా ఎలా పార్టీలో చేర్చుకుంటారని జీవన్ రెడ్డి అంటున్నారు. తీవ్ర అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి సాయంత్రం హైదరాబాద్ వెళ్లి కాంగ్రెస పెద్దలను కలవాలని నిర్ణయించారు. తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. గత ఎన్నికల్లో జగిత్యాల నుంచి ఓడిపోయారు. మొన్నటి ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపిగా పోటీ చేసి ఓడిపోయారు. జగిత్యాలలో మరో కాంగ్రెస్ నేతకు అవకాశం లేకుండా డాక్టర్ సంజయ్ వ్యూహాత్మకంగా పార్టీలో చేరారని అంటున్నారు. జీవన్ రెడ్డిఎమ్మెల్యేగా గెలివుంటే మంత్రివర్గంలో తప్పకుండా చోటు లభించేది. జగిత్యాల నియోజకవర్గంలో జీవన్ రెడ్డికి మంచి పేరు ఉంది.

వైఎస్ హయాంలో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా జీవన్ రెడ్డి పనిచేశారు. ఎమ్మెల్యేగా ఓడినా, కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపిగా నిలబెట్టింది. అయినా గెలవలేక పోయారు. దీంతో జగిత్యాలలో కొంత ఆయనకు మైనస్ అయిందని భావిస్తున్నారు. అయితే పోచారం మాత్రం తన తనయుడి రాజకీయ భవిష్యత్ కోసం పార్టీ మారారని చర్చించుకుంటున్నారు.

## రైల్‌రోకో కేసు కొట్టేయండి: కెసిఆర్



హైదరాబాద్,జూన్24: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు 2011లో రైల్‌రోకో సందర్భంగా తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదయిందని తప్పుడు కేసు అని, తాను రైల్‌రోకోలో పాల్గొనలేదని కోర్టుకు వివరించారు. రైల్ రోకో కేసులో తనను 15వ నిందితుడుగా చేర్చారని పేర్కొన్నారు. కాగా కేసీఆర్ పిటిషన్‌పై రేపు (మంగళవారం) తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది.

## తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులు ధర్నా

**చిన్నకోడూర్ ,జూన్ 24 (ప్రజా జ్యోతి) :**
మా బీసీ కాలనీ చెందిన 20 గుంటల భూమిని ఎలాంటి క్రయ విక్రయాలకు జరగకుండానే వేరే వారి పేరున మార్చుడానికి తహశీల్దార్ విజయలక్ష్మి ప్రయత్నం చేసిందంటూ మండల పరిధిలోని కొండలగుట్ట గ్రామానికి చెందిన బీసీ కాలనీవాసులు తహశీల్దార్ కార్యాలయం ముందు సుమారు రోజు ధర్నా నిర్వహించారు. కార్యాలయం జూలియను దగ్గరకు వేసి కార్యాలయంలోకి ఎవరిని. రానీయకుంట పోకుంట నిర్బంధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పుట్ట నర్సయ్య పేరున ఉండవలసిన 2.08 గుంతల స్థలాన్ని బీసీ కాలనీ పేరిన మార్చిందన్నారు. బీసీ కాలనీ పేరున ఉన్న స్థలము



లో నుండి0.20 గుంటల స్థలాన్ని గాజుల కిష్టయ్య పేరును మార్చుడానికి కలెక్టర్ కి ప్రపోజల్ పంపించిందన్నారు. కాలనీవాసులు గతంలోనే తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన రైతులు నిర్వహించినమని అన్నారు. త్వరలోనే బీసీ కాలనీ పేరును మారుస్తానని తహశీల్దార్ హామీ చిన్నన్నారు. నేటి వరకు మార్చకపోవడంతో గత వారం రోజుల క్రితం కలెక్టర్ మను చౌదరికి ఫిర్యాదు చేసిన మన్నారు. జిల్లా కలెక్టర్ ఫీల్డ్ ఎంక్వరి చెయ్యాలని తహశీల్దార్ ను ఆదేశించిన నేటి వరకు చేయలేదన్నారు. గాజుల కిష్టయ్య వద్ద డబ్బులు తీసుకుని గత ఆరు నెలల నుంచి మా కాలనీవాసులను అరిగోస పెడుతుందని రైతులు ఆరోపిస్తున్న మన్నారు. త్వరగా మా సమస్యను పరిష్కారం చేయకపోతే రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు ఘటన స్థలానికి చిన్నకోడూరు స్థానిక పోలీసులు చేరుకొని రైతులతో మాట్లాడి ధర్నా విరవింప చేశారు. అనంతరం గ్రామస్తుల తప్పుడు రిపోర్టులు ఇస్తూ మాకు న్యాయం తహసీల్దార్ విజయలక్ష్మి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## బిఆర్ఎస్ నాయకులు నిరసన

**సిద్దిపేట( మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :**
కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందని గొప్పలు చేయడం తప్ప క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు మేలు చేకూర్చడం లేదని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బాలరాజు



అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు నేటికీ గృహ జ్యోతి, గృహలక్ష్మి పథకాలు అందడం లేదని ఆరోపించారు. మిరుదొడ్డి మండల పరిషత్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల లోపు ఉన్న లబ్ధిదారులకు జీరో బిల్లు అమలు చేయడంతో పాటు, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ అందిస్తామని ఎన్నికల ముందు చెప్పి చేతులెత్తేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కోడ్ అమల్లో ఉందని సాకులు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ లబ్ధిదారులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాలు చెట్టు తిరిగిన ఫలితం లేకపోవడం బాధాకరమన్నారు. లబ్ధిదారులను ఇబ్బంది పెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తే రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు హేమద్, రాధాకృష్ణ, చిరంజీవి పలువురు పాల్గొన్నారు.

# ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సహకరించాలి

**మేయిన్ పేజీ తరువాయి..**
2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్సీఐ) ఉపయోగించుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంతో పాటు నగరం చుట్టు పక్కల ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, ఫ్లై ఓవర్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ శాఖ భూములు తమకు అవసరమని, ఆర్సీఐ రాష్ట్ర ప్రభుత్వ భూములు వినియోగించుకుంటున్నందున రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు తమకు అప్పగించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, రక్షణ శాఖ భూముల పరస్పర బదిలీకి అంగీకరించాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజజప్తి చేశారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్తో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు. హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రాజ్నాథ్ సింగ్ను సీఎం కోరారు. హైదరాబాద్లో ట్రాఫిక్ రద్దీని నివారిం చేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. రాష్ట్రంలో స్కై వేల నిర్మాణం, రక్షణ శాఖ భూముల బదలాయింపులపై రాజ్నాథ్ సింగ్తో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించారు.
వరంగల్ నగరానికి గతంలోనే సైనిక్ స్కూల్ మంజూరు చేసినా గత రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణపరంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు ముగిసినందున అనుమతులు పునరుద్ధరించాలని లేదా తాజాగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ తో పాటుగా కొత్తగా ఎన్నికైన లోక్ సభ ఎంపీలు మల్లు రవి, రఘురామిరెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం తన ఢిల్లీ పర్యటనలో భాగంగా బిజీ బిజీగా గడిపారు. అందులో భాగంగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్తో సీఎం రేవంత్రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరంలో బీఎల్సీ మోడల్లో తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్రమంత్రి ఖట్టర్కు సీఎం విజ్ఞప్తి చేశారు. అలాగే నిరుపేదలకు వారి సొంత స్థలాల్లో 25 లక్షల ఇళ్లు నిర్మించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని మంత్రి ఖట్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఇక రాష్ట్రంలో తాము నిర్మించదలచిన 25 లక్షల ఇళ్లలో 15 లక్షల ఇళ్లు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని.. వాటిని లబ్దిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత గృహ నిర్మాణం (బీఎల్సీ) పద్ధతిలో నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి రేవంత్ వివరించారు.
ఆర్థిక సంవత్సరంలో బీఎల్సీ మోడల్లో తెలంగాణకు 2.70లక్షల ఇండ్లను మంజూరు చేయాలని రేవంత్రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రిని సీఎం ఆయన నివాసంలో సోమవారం కలిశారు. పేదలకు సొంత స్థలాల్లో 25లక్షలు ఇండ్లు నిర్మించాలని నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయించిన ఇండ్ల 15లక్షల ఇండ్లు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని.. వాటిని లబ్దిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత ఇండ్ల నిర్మాణం పద్ధతిలో నిర్మించనున్నట్లు మంత్రికి వివరించారు.ప్రధానమంత్రి ఆవాస యోజనను (పట్టణ)-పీఎంఏవై (యూ) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం తీసుకున్నందున, 2024-25 సంవత్సరానికి పీఎంఏవై (యూ) కింద మంజూరు చేసే ఇంటి నిర్మాణ వ్యయం నిధులు పెంచాలని, రాష్ట్రంలో తాము నిర్మించే ఇళ్లను పీఎంఏవై (యు) మార్గదర్శకాల ప్రకారం నిర్మిస్తామని వివరించారు. పీఎంఏవై (యూ) కింద ఇప్పటి వరకు తెలంగాణకు 1,59,372 ఇళ్లు మంజూరు చేసి రూ.2,390.58 కోట్లు గ్రాంట్ను ప్రకటించారని సీఎం గుర్తు చేశారు. అయితే, ఇందులో ఇప్పటి వరకు కేవలం రూ.1,605.70 కోట్లు మాత్రమే విడుదల చేశారని.. మిగతా నిధులు విడుదల చేయాలని కోరారు.స్మార్ట్ సిటీ మిషన్ కింద చేపట్టే పనులు పూర్తి కానుందున మిషన్ కాల పరిమితిని 2025, జూన్ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద తెలంగాణలో వరంగల్, కరీంనగర్ నగరాల్లో పనులు చేపట్టినట్లు ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మిషన్ కింద వరంగల్లో 45 పనులు పూర్తయ్యాయని.. రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయన్నారు. కరీంనగర్లో 25 పనులు పూర్తయ్యాయని, రూ.287 కోట్ల వ్యయంతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ ఏడాది జూన్ 30తో ముగుస్తోందని, ప్రజా ప్రయోజనార్థం పనులు ముగిసే వరకు మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పొడిగించాలని కోరారు.

## సింగరేణి రక్షణకు కిషన్‌రెడ్డి చొరవచూపాలి

**మొదటిపేజీ తరువాయి..**
మంగళవారం హైదరాబాద్లోని టీజేఎస్ పార్టీ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడుతూ...సింగరేణి పరిధిలో ప్రజలు ఆర్థికంగా ఎదిగారని, సామాజికమార్పుకు కారణం అయ్యిందని చెప్పారు. ఖచ్చితంగా వేలం వేయాలని సుప్రీంకోర్టు చెప్పలేదన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సింగరేణికి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గనులు సింగరేణికి ఇవ్వకపోతే పదేళ్లలో సంస్థ తీవ్రంగా నష్టపోతుందని చెప్పారు. శ్రావణపల్లి గని తవ్వే ప్రాంతం అటవీ భాగం ఎక్కువగా ఉందని అన్నారు. ఇక్కడ బొగ్గు తవ్వితే గ్రామాల్లో చిచ్చు పెట్టినట్టేనని చెప్పారు. కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. కేంద్రం వినకపోతే సింగరేణి పరిరక్షణ కోసం ఉద్యమానికి సిద్ధమవుతామని వార్నింగ్ ఇచ్చారు. గతంలో సింగరేణి పరిరక్షణ కోసం ప్రొఫెసర్ జయశంకర్ లాగా పోరాటం చేస్తామన్నారు. ప్రైవేటు వారికి గనుల కేటాయింపుతో స్థానికులు ఉపాధి అవకాశాలు కోల్పోతారని కోదండరాం పేర్కొన్నారు.

# చదువుకుంటేనే సమాజంలో గుర్తింపు..

### ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య
### ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**రాయపోల్ జూన్ 24( ప్రజా జ్యోతి)**
విద్యార్థులు చదువుకుంటేనే సమాజంలో ఉన్నత విలువ గుర్తింపు ఉంటుందని యెల్లు శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి ప్రాథమిక పాఠశాలలో రాయపోల్ మండల కేంద్రానికి చెందిన యెల్లు నాగలక్ష్మి



సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం పాఠశాలలో విద్యార్థులకు ఫర్నిచర్, టేబుల్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విలువ, గౌరవం దక్కాలంటే చదువుతోనే సాధ్యమవుతాయని, ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో స్థిరపడితే ఆ గుర్తింపు ఉన్నతంగా ఉంటుందన్నారు.మా మాతృమూర్తి యెల్లు నాగలక్ష్మి వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం తిమ్మక్ పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ. 25 విలువగల ఫర్నిచర్, కుర్చీలు, టేబుల్స్ అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే విద్యనభ్యసిస్తారని వారికి సరైన ప్రోత్సాహం కల్పిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తూ మట్టిలో మాణిక్యాలు తయారవుతారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తూ మెరుగైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలో విద్యా సామాన్యులకు అందనీ ద్రాక్షగా మారిందని అధిక ఫీజులు చెల్లించి పాఠశాలలో పిల్లలు చదివించే స్థాయిలో సామాన్య ప్రజలు లేరన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. తిమ్మక్ పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఫర్నిచర్ కుర్చీలు, టేబుల్స్ బహూకరించినందుకు శ్రావణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు హనుమాన్ దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అరెపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యం రెడ్డి, ఉపాధ్యాయులు రేణు మానస, గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ సభ్యుల ఆందోళన

**సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :** గ్రామాల అభివృద్ధి కోసం స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధులు ఇస్తానని ఎంపీపీ మోసం చేయడంతో ఎంపీటీసీ సభ్యులు ఆందోళనకు దిగారు. మిరుదొడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గజ్జల సాయిలు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ లో



17 లక్షల 89 వేల రూపాయలు ఉండడంతో ఎంపీటీసీ సభ్యుల సమస్యలు విని ఒక్కో గ్రామానికి నిధులను కేటాయించగంగా ప్రణాళిక సిద్ధం ఎంపీటీసీ సభ్యులు మినిట్స్ లో తీర్మానం ప్రవేశపెట్టారు. లంచ్ తర్వాత ప్రోసిడింగ్ ఇస్తానని చెప్పి వెళ్లిన ఎంపీపీ గజ్జల సాయిలు సాయంత్రం అయినప్పటికీ కార్యాలయానికి రాకపోవడంతో ఎంపిటిసి సభ్యులు ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడంతో పాటు ఎంపీడీవో గణేష్ రెడ్డితో వాగ్వాదానికి దిగారు. జోక్యం చేసుకున్న ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాల మల్లేశం గౌడ్ ఎంపీపీ సాయిలుతో ఫోన్ లో మాట్లాడి ప్రతి గ్రామానికి నిధులు వచ్చే విధంగా చూస్తానని తెలపడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పోలీస్ రాజులు ,ఎంపీటీసీలు శ్రీనివాస్,నరసింహులు పలువురున్నారు.

## పట్టణంలో నేడు ఉదయం మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ కు అంతరాయం

**జహీరాబాద్, జూన్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )**
నియోజకవర్గ పట్టణ పరిధిలోబుధవారం ఉదయం 10:00 గంటల



నుంచి 1:00 వరకు వరకు 33/11 కెవి పస్తాపూర్ సబ్ స్టేషన్ నుంచి 11 కెవి టౌన్ ఫీడర్ల మీద ఉన్న ఉన్న ట్రీ బ్రాంచెస్ మరియు 11 కెవి ఫీడర్ల మీద ఉన్న ట్రి బ్రాంచెస్ ట్రిమ్మింగ్ కోసము ఎల్ సి అనుమతి కొరకు ఈ క్రింది ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ఏ డి మధు సుదన్,ఏఏఈ జగదీష్ (ఆపరేషన్) ఒక ప్రకటనలో తెలిపారు. పస్తాపూర్ సమీపం లోని జర్నలిస్ట్ కాలనీ, అయ్యప్ప కాలనీ, మహీంద్రా కాలనీ, టీచర్స్ కాలనీ, ఆర్ టి సి కాలనీ, సబ్ స్టేషన్,ఏరియాలలోని కాలనీల వాసులందరూ ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సహకరించగలరని కోరుతున్నామని ఏ డి టౌన్ మధు సుదన్, జగదీశ్, ఏఏఈ ఆపరేషన్,లు జహీరాబాద్ టౌన్ సెక్షన్ జారీ చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్

**నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి):**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ, బీసీ,ఆదర్శ రెసిడెన్షియల్ హాస్టల్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని వార్డన్లను ఆదేశించారు.



# గౌతంనగర్‌లో ఎమ్మెల్యే పర్యటన

### అందుబాటులో లేని అధికారులు తీరు పై ఎమ్మెల్యే ఆగ్రహం

### ఎమ్మెల్యే, కార్పొరేటర్ నిరసన

### ప్రజాపరిపాలనా అంటే ఇదేనా...?: ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, జూన్ 24, (ప్రజాజ్యోతి):**
తాను ముందస్తు సమాచారం తెలిపినా,మల్కాజిగిరి సర్కిల్ అధికారులు అందుబాటులో లేరని, వారి పని తీరును నిరసిస్తూ సోమవారం స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ధర్నా చేపట్టారు. సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి



రాజశేఖర్ రెడ్డి, గౌతంనగర్ డివిజన్ (141) కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఓల్డ్ మిర్జాలగూడ, శ్రీనివాస్ నగర్, రాజానగర్ వెంకటాద్రి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి వరద, మురుగునీరు చేరి దుర్గంధం వస్తుండడంతో కొందరు ఇండ్లను ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారని చెప్పారు.మీర్జాలగూడ నుండి రాజ శ్రీనివాస్ నగర్ లో బాక్స్ డ్రెయిన్ (నాలా) పనులు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో అసంపూర్తిగా తయారైందన్నారు. నాలాలలో చెత్త వ్యర్థాలు తొలగించకపోవడం, రాలిన చెట్టు కొమ్మలు తొలగించక పోవడం, ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను మార్చక పోవడం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. తన పాదయాత్ర గురించి సంబంధిత అధికారులకు ముందస్తు సమాచారం ఇచ్చినా, నేడు వారవరు రాకపోతే సమస్యలు తీరేది ఎలా...? ప్రజలు ఎవరికి సమస్యలు చెప్పుకోవాలని ప్రశ్నించారు. జిహెచ్ఎంసి అధికారులకి



ముందస్తుగా నా పర్యటన వివరాలను తెలియ చేసినా, వారు సెలవులపై వెళ్లడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు తభ సమస్యలపై గతంలో పలుమార్లు జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ నుండి కింది స్థాయి అధికారుల వరకు వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేదన్నారు. ఉదయం నుండి మల్కాజిగిరి జిహెచ్ఎంసి కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేరని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. లేక పోతే ఈ నిరసనను ఉధృతం చేస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు స్థానికులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు చేయూత అందించాలి : డాక్టర్ కామేశ్వర్ రావు

**మల్కాజిగిరి, జూన్ 24, (ప్రజాజ్యోతి):**
పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని అది మనందరికి సామాజిక బాధ్యత అని సురభి వారధి ఫౌండేషన్‌ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్



కామేశ్వరరావు అన్నారు.సోమవారం సాయంత్రం తమ సేవా సంస్థ ఆధ్వర్యంలో పలువురు పేద విద్యార్థులకు ఆయన నోట్ బుక్స్, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు బాగా చదవి జీవితంలో ఉన్నత స్థానానికి చేరాలని ఆకాంక్షించారు.పిల్లలకు ట్యూషన్స్ చెబుతూ ఇంటి బడి నిర్వహిస్తున్న మహేష్ వద్ద ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులను గుర్తించి సహాయం చేశామన్నారు.
ఇక్కడ చదువుతున్న 50 మందికి రూ 10,000 విలువగల నోట్ బుక్స్, జామెంటరీ బాక్స్, పెన్సిల్స్, పెన్స్, కలర్స్, స్కెచ్ పెన్స్, క్రెయిన్స్, పలకలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రతి సంవత్సరం తమ సేవా సంస్థ ద్వారా వివిధ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు అవసరమైన బుక్స్, ఇతర స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ స్వంత డబ్బులతో పాటు పలువురు దాతలు అందిస్తున్న




ఆర్థిక సహాయంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. దాతలు నుంచి అందుతున్న విరాళాలను అవసరం ఉన్న వారికీ బట్టలు, మందులు, పుస్తకాలు, కిరాణా సామాగ్రి కోసం ఉపయోగించనున్నట్లు తెలియజేశారు. సహృదయులైన దాతలు, స్నేహితులు, బంధువులు ముందుకువచ్చి తమ సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందచేసి, తమకు సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సురభి వారధి ఫౌండేషన్ ప్రతినిధులు జి.వెంకట్ రెడ్డి, సునీత తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి: అడిషనల్ కలెక్టర్ సీతారామారావు

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ సీతారామారావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ భవనంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల ద్వారా ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని,వచ్చిన ఫిర్యాదు మళ్ళీ రాకుండా చూసుకునే బాధ్యత సంబంధిత అధికారులదే అని అన్నారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణికి 72 ఫిర్యాదు□లు వచ్చాయని అందులో 47 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా కేజీబీవీ, ఐటిడిఏ, డిఎంహెచ్వో, ఇరిగేషన్, ఏ డి ఎస్ ఎల్ ఆర్, డీఈవో,ఎస్ డి కే ఎల్ ఐ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు.





## నీట్ పరీక్షను వాయిద కాదు,రద్దు చెయ్యాలి : బి ఎస్ పి గద్వాల జిల్లా ఇంచార్జ్ బండారి ఎస్.రాజు

**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 24 :**
నీట్ పరీక్ష లో జరిగిన అవకతవకలపై సిబిఐ తో కాకుండ,సుప్రీం కోర్టు జ్యూడిసియల్ కమిటీతో విచారణ జరిపించాలని బహుజన సమాజ్ పార్టీ గద్వాల జిల్లా ఇంచార్జ్ ఎస్.రాజు కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్



మండల కేంద్రం లో బిఎస్పీ నియోజకవర్గం ఇంచార్జి బండారి ఎస్.రాజు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎంబిబిఎస్,బి డి ఎస్,తదితర మెడికల్ కోర్సులు ప్రవేశాలకు నిర్వహించిన నీట్ యూజీసీ పరీక్ష అవకతవకాలు పై కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని విమర్శ చేసారు.నీట్ ప్రక్రియలో అక్రమాలు జరిగిన కేంద్రం చేష్టలుడిగి చూస్తుందని అని అన్నారు.నీట్ నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని వెంటనే రద్దు చేయాలని,ఆ పరీక్షను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించుకునేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ నీట్ అవకతవకలపై సుప్రీంకోర్టు జుడిషియల్ కమిటీతో విచారణ జరిపించాలని కోరారు. నీట్ అక్రమాలు గుజరాత్,బీహార్లో వెలుగు చూడడం,అక్కడ ఎన్డీఏ ప్రభుత్వాలు ఉండడం అనుమానానికి బలం చేకూరూ తుందన్నారు.మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం లోపభూయిష్టంగా ఉందని అని తెలిపారు.24 లక్షల మంది జీవితాలు ఆగం కాకుండా ఉండాలంటే వెంటనే నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మల్దకల్ మండల అధ్యక్షులు గోవింద్,ఉపాధ్యక్షులు రాజు,ప్రధాన కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ వాసికి లండన్ లో అరుదైన గౌరవం ప్రతిష్టాత్మక 'సేవారత్న' అవార్డు

**కొన్ని సం.లుగా ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు**
**అనూహ్య సేవల్ని గుర్తించిన యూకే పార్లమెంట్**

హైదరాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి) : నగరానికి చెందిన కోవిధ సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు, కళాబంధు డాక్టర్ జి.అనూహ్య రెడ్డికి అరుదైన అవార్డు లభించింది. సేవారంగంలో విశేషమైన సేవలు అందించినందుకు గాను యూకే పార్లమెంట్ ఆమెను '2024 సేవారత్న' (జ్యూవెల్ ఆఫ్ సర్వీసు)అవార్డుతో సత్కరించింది. గతంలో ప్రతిష్టాత్మకమైన 'ప్రైడ్ ఆఫ్ ఇండియా', 'సేవా సామాగ్రి', 'సేవా కౌముధి', 'సేవా భూషణ్' వంటి



అవార్డులను సైతం అనూహ్య రెడ్డి అందుకున్నారు. సోమవారం లండన్ పార్లమెంట్ వేదికగా హౌజ్ ఆఫ్ లార్డ్లో వరల్డ్కప్ క్రికెట్ కౌన్సిల్(డబ్ల్యూసీసీ) యూకే చైర్మన్ డాక్టర్ హరి ఓమ్త్యాగి, లండన్ మాజీ ఎంపీ పాల్ స్కలీలు, పార్లమెంట్ బృందం అనుహ్య రెడ్డికి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా అనూహ్య రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా పేదలకు నిజాయితీగా అందించినందుకు తనకు ఈ గుర్తింపు దక్కిందన్నారు. 2014 నుంచి 'కోవిద సహృదయ ఫౌండేషన్' తాను ద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిస్వార్ధంగా సేవలందించడం వలనే ఈ అవార్డుకు అర్హత లభించిందన్నారు. ఎంజీఎల్ అడ్వైర్టైజ్మెంట్ జ్యూరీ మెంబర్స్ గగ్నీత్ కోర్, నితేష్ అరోరాలకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ అవార్డు అందుకునేలా సహకరించిన ప్రజలకు, ఫౌండేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ అవార్డు వారికే అంకితం అంటూ అనూహ్య రెడ్డి తెలిపారు.

# కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా కాయిత బాల్ రెడ్డి ఎన్నిక

### 3వసారి బాల్ రెడ్డి ఎన్నికపై పాల ఉత్పత్తిదారుల హర్షం
### 22వ వార్షిక మహాసభలో పలు తీర్మానాలు
### పాల ఉత్పత్తిదారులకు రూ.12,20,442బోనస్ పంపిణీ

**హుస్నాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి):**
హుస్నాబాద్ పట్టణంలోని కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా కాయిత బాల్ రెడ్డి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాలకేంద్రంలో జరిగిన 22వ వార్షిక సందర్భంగా ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా బాల్ రెడ్డి, డైరెక్టర్లుగా గొర్ల సాంబరాజు, ఖమ్మం రవీందర్ పటేల్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను మూడవసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న పాల ఉత్పత్తిదారులకు, డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. 2024లో సంవత్సరంలో 12లక్షల 20వేల రూపాయలను బోనస్ గా పాల ఉత్పత్తిదారులకు



చెల్లించినట్లు పేర్కొన్నారు. పాలకేంద్రం అభివృద్దె ధ్యేయంగా అందరి సహకారంతో నిరంతరం పనిచేస్తానని, పాల ఉత్పత్తిదారుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను పెంపొందించుకున్నట్లయితే మరింత ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చుని పిలుపునిచ్చారు. కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు సహకారంతో పాల కేంద్రాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతామన్నారు. పాల కేంద్రం అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. వార్షిక



సభలో సభ్యుల కోరిక మేరకు పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్లు గుళ్ల ఆంజనేయులు, బండారి వీరస్వామి, డైరెక్టర్లు బొలిశెట్టి శివయ్య, బొలిశెట్టి సమ్మయ్య, ఆకుల శ్రీనివాస్, గుర్రాల సంజీవరెడ్డి, బిజాన్, ఏలకంత మాధవి, కాశవేణి మల్లేశం, సంస్థ కార్యదర్శి మంద జనార్దన్ రెడ్డి, రైతులు పాల ఉత్పత్తిదారులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం స్పాట్ గా మహా సముద్రం గండి

### కొండల మధ్య పర్యాటకుల ప్రాంతంగా అభివృద్ధికి ప్రణాళికలు
### చెరువుల్లో వాటర్ నిల్వ ఉంచేలా చర్యలు
### మహా సముద్రం గండి వద్ద గతంలో ఉన్న చెరువులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి):**
హుస్నాబాద్ పట్టణానికి దాదాపు 7 కిలోమీటర్ల దూరంలో ఉమ్మాపూర్ గ్రామ





పరిధిలో గల అత్యంత ఆహ్లాదకరంగా ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఎతైన పర్వత ప్రాంతాలను మరియు గుట్టల మధ్య ఉన్న మహాసముద్రాల గండి చెరువును జిల్లా కలెక్టర్ మనుచౌదరి తోకలిసి రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.
ఎతైన గుట్టలను కలుపుతూ మధ్యలో ఉన్న చెరువును చూడడానికి చాలా మంది పర్యటకులు వస్తారని స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ ప్రాంతాన్నంతటిని ఒక పెద్ద పర్యటక క్షేత్రంగా చేయడం కోసం టూరిజం శాఖ వారితొ సమావేశం నిర్వహించి ప్రణాళికల బద్ధంగా డెవలప్ చెద్దాం అని అధికారులకు సూచించారు. ప్రకృతికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా నాచురల్ గా కొండల నుండి వచ్చే జాలూ ద్వారా నిండే చెరువును చూడడానికి వచ్చే పర్యటికులు వచ్చేందుకు రోడ్డు నిర్మాణం, అలాగే చెరువు నుండి నీరు వదిలే తుము మార్గం, చెరువు నిండిన తర్వాత బయటకు నీరు బయటకు వెళ్ళే మత్తడి ప్రాంతాలను పరిశీలించారు. అక్కడి గ్రామస్తులతో బైలంపూర్ చెరువులో నీరు ఉంటే హుస్నాబాద్ లొ భూగర్భ జలాలు పెరిగి నీరు పూల్ లేకపోతే నీళ్ళు అడగంటుతాయని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వానకాలంలో మాత్రమే కనిపించే ఆరిద్ర పూరుగును ఆపూరుపంగా చేతులో పెట్టుకుని చూస్తు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### ఎక్కువ శాతం భూమి సమస్యల దరఖాస్తులు
### భూ సమస్యల దరఖాస్తులను జిల్లా కలెక్టర్ త్వరగా పరిష్కరించాలని ప్రజల ఆవేదన

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్24:**



ప్రజావాణి,ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి సోమవారం కలెక్టర్ ఛాంబర్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యల పై దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.సమర్పించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ఆమె సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు ఎక్కువ సంఖ్యలో రావడంతో మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు జిల్లా కలెక్టర్ ఎంతో ఓపిక గా ప్రజలు తీసుకువచ్చిన దరఖాస్తులన్నిటిని స్వీకరించారు.సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 75 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువ శాతం భూమి సమస్యలకు సంబంధించినవే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్. డి. ఓ. మధు మోహన్,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్24:** సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ





సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ బాధితుల నుండి మొత్తం12 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ,ఎసై లకు సూచించారు.భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు.భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు.అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్ లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని,పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా,భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

### ఇప్పీ తాజా ప్రచారాన్ని ఆవిష్కరించిన ప్రముఖ క్రికెటర్లు

**హైదరాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** ఇప్పీ సన్‌ఫీస్ట్ నుండి ప్రముఖ ఇన్‌స్టంట్ నూడిల్, పాస్తా బ్రాండ్, దేశంలో ఎక్కువ



మంది ఇష్టపడే క్రికెటర్లు–రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్‌లతో తీర్చిదిద్దిన సరికొత్త ప్రచారం ప్రారంభించిందని ఐటిసి లిమిటెడ్‌ స్నాక్స్, నూడుల్స్, పాస్తా, ఫుడ్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కవితా చతుర్వేది సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక పట్టణంలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ సన్‌ఫీస్ట్ ఇప్పీ తమ ఇన్‌స్టాగ్రామ్‌లో తమ తాజా ప్రచారం ఇప్పీ టాస్' గురించి వెల్లడించిందన్నారు. ఈ వినోదభరితమైన ప్రచారంతో క్రికెట్ ఉత్సాహం తారాస్థాయి చేరుకుందన్నారు. జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ తమ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్‌లో 'ది టాస్' గురించి పంచుకున్న పోస్ట్‌ల వెనుక రహస్యం తెలుసుకోవాలనే ఆసక్తితో ఇప్పటివరకు ఇంటర్నెట్లో ఆసక్తి నెలకొంది అన్నారు. ఆటగాళ్ల పోస్ట్ ల వెనుక అర్థం తెలియక సతమతమైన అభిమానుల ఆసక్తిని మరింత పెంచుతూ, శ్రోతలు కూడా దీనిపై వైరల్ చేశారన్నారు. ఈ నూతన ప్రచారంలో రాహుల్ ద్రావిడ్ ప్రారంభించారన్నారు. ఐటీసి సన్ ఫీస్ట్ ఇప్పి నూతన టీవీసి అందరినీ ఆకట్టుకుంటుందని ఆమె చెప్పారు.

# హుస్నాబాద్ మెగా జాబ్ మేళ విజయవంతం

## నిరుద్యోగ యువత నుండి విశేష స్పందన

## 60 కి పైగా కంపెనీలు 5225 మందికి ఉద్యోగాలు

## నిరుద్యోగులు కల నెరవేర్చిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి ):** హుస్నాబాద్ నియోజకవర్గంలో యువజన సర్వీసుల శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో నిర్వహించిన మెగా జాబ్





మేళ కు విశేష స్పందన వచ్చింది. ఈ జాబ్ మేళ కోసం 8795 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దాదాపు 60 కి పైగా జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు సైతం మెగా జాబ్ మేళా లో పాల్గొన్నాయి. వారికి అవసరమైన విద్యార్హతలు, నైపుణ్యాలు కలిగిన 1,310 మంది నిరుద్యోగులకు తక్షణమే ఆర్డర్ కాపీలు ఇచ్చి ఉద్యోగాలు పొందారు. మరో 3,887 మందిని షార్ట్ లిస్ట్ తయారు చేశారు. వారిని ఆఫీస్ లలో పిలిచి స్కిల్స్ నేర్పించిన తరువాత ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. మొత్తం మీద ప్రత్యక్ష, పరోక్షంగా కలిపి 5,225 మంది నిరుద్యోగులు మెగా జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందారు. నిరుద్యోగులు ఉద్యోగాలు పొందడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. మెగా జాబ్ మేళా లో సున్నా నుండి పీజీ చదివిన వారు పెద్ద ఎత్తున పాల్గొన్నవారికి మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. తక్షణమే ఉద్యోగాలు పొందిన వారికి ఉద్యోగం పొందిన ఆర్డర్ కాపీలను కలెక్టర్ మను చౌదరి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ అందించారు. జాబ్ మేళ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.



ఇక్కడ ఉద్యోగాలు పొందిన వారే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పొందేలా చేపలు, పాల ఉత్పత్తి, ఎనిమల్ హస్బండరి అభివృద్ధి చేసి మరింత ఉపాధి పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతంలో విద్యను ప్రోత్సహించాలని, ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని ప్రాధాన్యతగా భావిస్తున్నామన్నారు. స్వచ్ఛంద సంస్థలు కూడా మరింత తోడ్పాటును అందించాలని కోరారు. ఉద్యోగాల కోసం డిమాండ్ ఎక్కువగా వచ్చిన కంపెనీలు నియోజకవర్గంలోని మండలాల వారీగా జాబ్ మేళా ను నిర్వహించేలా విజ్ఞప్తి చేశారు. నర్సింగ్, ఫార్మసీ చదివిన వారికి అపోలో, యశోద, కామినేని హాస్పిటల్ లతో ఇతర హాస్పిటల్ లు, ఫార్మా కంపెనీలు కూడా ఇక్కడ జాబ్ మేళ నిర్వహించేలా కోరుతామని తెలిపారు. ఇక్కడ జాబ్ మేళా కోసం హైదరాబాద్ తోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కంపెనీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతం నుండి ఎవరు ఉద్యోగాలు కావాలని వచ్చిన వారి పట్ల సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి పలు కంపెనీలకు విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ లో సెట్విన్ లో ట్రైనింగ్ ఇచ్చి గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత శిక్షణ తీసుకొని విదేశాల్లో కూడా ఉద్యోగాలు పొందవచ్చని ఈ ఉచిత శిక్షణ ఉపయోగించుకొని ఉద్యోగాలు పొందాలని నియోజకవర్గ యువతకు సూచనలు చేశారు. ఆదివారం మాణిక్యపూర్ లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజి లో సీటు సాధించిన విద్యార్థులు ఫీజును తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, ఆర్డీవో శ్రీరామమూర్తి, కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### జిల్లాలో ధరణి గురించి కేవలం ముగ్గురికి తప్ప ఎవరికీ తెలియదా.....?

### రెవెన్యూ శాఖకు చెడ్డపేరు తీసుకువచ్చే పనులు చేయవద్దు:జిల్లా కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్24:** నారాయణపేట జిల్లాలోని వివిధ మండల గ్రామాల ధరణి దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన తహసిల్దార్ల సమావేశంలో ఆమె పాల్గొని తగిన సలహాలు,సూచనలు ఇచ్చారు.మండలాల వారీగా ఎన్ని ధరణి దరఖాస్తులు ఉన్నాయని తహసీల్దార్లను ఆమె అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారం కోసం రెండు,మూడు పేజీల డ్రాఫ్టింగ్ అవసరం లేదని,అన్ని అంశాలను పొందుపరుస్తూ చెక్ లిస్ట్ తయారు చేయాలని సూచించారు.జిల్లాలో ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉంటున్నాయని ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని ఆమె చెప్పారు.జిల్లాలో కేవలం ముగ్గురికి తప్ప ధరణి గురించి ఎవరికీ తెలియదా ? అని ఆమె ప్రశ్నించారు.రెవెన్యూ శాఖకు చెడ్డపేరు తీసుకువచ్చే పనులు చేయవద్దని సున్నితంగా హెచ్చరించారు.ప్రతీ దరఖాస్తు ఆర్.డీ.ఓ,రెవెన్యూ కలెక్టర్ ద్వారానే రావాలన్నారు.మీ సేవ ఆపరేటర్లతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.

తహసీల్దార్లు తమ తమ కార్యాలయాల్లో సమయ పాలన పాటించాలని ఆదేశించారు.కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు.జిల్లాలో ఇదివరకు ఇసుక రవాణా ఎలా జరిగిందని,జిల్లాలో ఎన్ని ఇసుక రిచ్ లు ఉన్నాయని ఆమె అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఆన్ లైన్,ఆఫ్ లైన్ ఇసుక రవాణా విధానం గురించి మాగనూరు తహసీల్దార్ కలెక్టర్ కు సంక్షిప్తంగా వివరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఆర్డీవో మధుమోహన్, అన్ని మండలాల తహసిల్దారులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు

### మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎడ్ల సంపత్ రెడ్డి

**కూకట్ పల్లి,జూన్ 24 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీష్ గౌడ్ జన్మదిన వేడుకలు నల్లగండ్ల లోని వారి నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్



పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల సంపత్ రెడ్డి, సునీల్ కలిసి పూల బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని, మున్ముందు మరెన్నో ఉన్నతపదవులను పొందాలని అకాంక్షించారు.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన అధికారులు

### ప్రజా జ్యోతి దినపత్రిక లో వచ్చిన (దమ్మాయిగూడ మున్సిపల్ ప్రధాన రహధారి పై పేరుకుపోయిన చెత్తాచెదారం అనే వార్తకు) స్పందించిన అధికారులు
### చోరవ తీసుకున 5వ వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్
### స్పందించిన కమీషనర్ రాజలింగం

**దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రజా జ్యోతి జూన్ 24:** వివరాలలోకి వెళితే దమ్మాయిగూడ మునిసిపాలిటీ 5వ వార్డు బండ్లగూడ మెయిన్ రోడ్‌లో చేత్త తో మినీ డంపింగ్ యార్డుగా






తయారయ్యింది. దమ్మాయి గూడ మున్సిపల్ ప్రధాన రహధారి పై పేరుకుపోయిన చెత్తాచెదారం అనే వర్త ప్రజాల ద్వారా ప్రజా జ్యోతి రిపోర్టర్ కి చేరింది. నిన్న ప్రజాజ్యోతిలో వార్త ప్రచురించడం జరిగింది. ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన మున్సిపాలిటీ కమిషనర్ వెంటనే మున్సిపల్ సిబంధిని పంపించి అక్కడ ఉన్న చేత్తను తీసివేసారు. స్టానిక కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్ చోరవతో దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ ఆదేశానుసారం మున్సిపల్ సిబ్బంది చేత్తచేధారం శుభ్రం చేసారు. ఈవిషయమై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమీషనర్ కి, స్తానిక 5వ వార్డు కౌన్సిలర్ సురేఖ భాస్కర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపిన స్థానిక ప్రజలు. సమస్యని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజా జ్యోతి యజమానులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిదంగా ఈ ప్రదేశంలో చెత్తవేయరాదు అని ఒక సూచిక బోర్డు ను ఏర్పాటు చేయాలని స్టానికులు కోరుతున్నారు.



## శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు పూర్తి స్థాయి లో వినియోగించుకోవాలి

### శ్రీశైలం జలవిద్యుత్ 4వ యూనిట్ పునరుద్ధరణకు టెండర్ కాల్ ఫర్ చేయాలి
### 60 కోట్ల విలువైన హైడెల్ పవర్ కోసం రెండు కోట్ల ఖర్చుకు వెనకాడొద్దు.
### నిధులు ఎన్నైనా కేటాయిస్తాం ప్రతిపాదనలు పంపించండి ..
### ఎస్ఎల్ బిసి విద్యుత్ పవర్ హౌస్ లో చిన్న గుండు సూది కనపడేలా టెక్నాలజీని పెంచుకుందాం
### తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి చేసే హైడెల్ పవర్ ఉత్పత్తిని పెంచుకుందాం
### 2020 నాటి దుర్ఘటన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
### శ్రీశైలం విద్యుత్ అధికారులతో రివ్యూ చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పాల్గొన్న మంత్రి జూపల్లి ఎమ్మెల్యే వంశీకృష్ణ

**నాగర్ కర్నూలు జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 24:** దేశంలోనే అత్యంత గొప్పదైన శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు, ఇలాంటి సంపదను



కాపాడుకోవడం ప్రజా ప్రభుత్వం బాధ్యత అని హైడ్రోల్ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగానికి తీసుకొని రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని శ్రీశైలం ఎడమ జలవిద్యుత్ ప్రాజెక్టు ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో పాటు ఎమ్మెల్యేలు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాసరెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లతో కలిసి శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ సొరంగలోని విద్యుత్ ప్రాజెక్టును సందర్శించి, నాలుగవ విద్యుత్ యూనిట్ ను సందర్శించారు.ప్రాజెక్ట్ అంతా కలియ తిరుగుతూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో నాలుగవ యూనిట్ పునరుద్ధరణ రక్షణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా శ్రీశైలం జెన్కో అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన పవర్ ప్రజెంటేషన్ వారు తిలకించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ...రూ. 60 కోట్ల విలువైన విద్యుత్ ఉత్పత్తి చేయడానికి రెండు కోట్ల ఖర్చు కోసం ఆలస్యం చేయరాదని సూచించారు.రానున్న మూడు నెలల వరదతో 60 కోట్ల విద్యుత్ ఉత్పత్తిని తయారు చేస్తామని అందుకు వెంటనే పునరుద్ధన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాలుగో యూనిట్ పునరుద్ధరణకు నిధుల కొరత లేదని సూచించారు. రాష్ట్రానికి అత్యంత విలువైన సంపద శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్ట్ ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయ వనరు సుమారు రూ. 60 కోట్ల ఆదాయం నష్టపోకుండా కేవలం రెండు కోట్లతో నాల్గవ పవర్ యునిట్ పునరుద్ధరణ కోసం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అందుకు అధికారులు టెండర్ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేసి ఆ యూనిట్ ను రాష్ట్ర



ప్రయోజనాలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఎఎస్ఎల్బిసి గర్వకారణం అని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించి యూనిట్ పునరుద్ధరణ చేయడంలో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్ట్ సంస్థలను బ్లాక్ లిస్ట్ లో చేర్చి రద్దు చేయడం మంచిదని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ పవర్ హౌజ్ లో 2020 సెప్టెంబర్ లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన తీవ్ర బాధాకరం అని డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క అన్నారు. ఆ సమయంలో యూనిట్ ను కాపాడేందుకు శ్రమించిన జెంకో సిబ్బంది ప్రయత్నంలో కొంత మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఆ కుటుంబ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆ కుటుంబాలకు ఏప్పుడు ఏ అవసరం ఉన్నా ప్రభుత్వ అండదండలు ఎప్పుడు ఉంటాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఇలాంటి ప్రాజెక్ట్ లలో పనిచేసే కింది స్థాయి స్వీపర్ సిబ్బంది నుండి ఐఎఎస్ వరకు చేసిన కృషి ఎనలేనిదని ఆయన కొనియాడారు.ఏ ఒక్క కార్మికునికి ప్రాణానికి ముప్పు లేకుండా అత్యంత పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వ్యవస్థలోని ఆస్తులను సృష్టించడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఏదేని ప్రమాదాలు చోటు చేసుకుంటే తక్షణం జాగ్రత్త పడే చర్యలు ఏమైనా తీసుకున్నారా అని అధికారులను అడిగారు. ఈ సందర్భంగా అధికారులు సమాధానం ఇస్తూ గత పరిణామాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని సేఫ్టీ చర్యలు తీసుకున్నామని సమాధానం ఇచ్చారు. ఆయన వెంట హైడల్ ప్రాజెక్టు అధికారులు ఎమ్మెల్యేలు తదితరులు ఉన్నారు

## జన్మదినాన్ని సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి ఆశీర్వాదం తీసుకున్న జగదీశ్వర్ గౌడ్

**కూకట్ పల్లి, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క ని వారి నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఇలానే అందుబాటులో ఉంటూ, ఆరోగ్యకరమైన జీవితంతో నీ ప్రతి అడుగు ప్రజలకు మంచి జరిగేలా, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని జగదీశ్వర్ గౌడ్ కి సూచించారు.



# మా ఎమ్మెల్యే సాబ్ ఎక్కడ..?

## కానరాని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కనబడుటలేదంటూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా జ్యోతి జూన్ 24:** ఏరు దాటేవరకు ఏటి మల్లన్న, ఏరు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు ఉంది ఈ మాజీ మంత్రి తీరు గత బిఆర్ఎస్



ప్రభుత్వంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మంత్రి పదవి అనుభవించి అడ్డగోలుగా ఆస్తులు సంపాదించుకొని బిల్డింగులు కట్టి చదువు చెప్పిస్తున్న అని కోట్లకు కోట్లు దోచుకున్న మంత్రి



అని ఆరోపించారు సీనియర్ కాంగ్రెస్ లీడర్ ప్రసాద్ గౌడ్. మాజీ మంత్రిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ మా ఎమ్మెల్యే మాకు కనబడుటలేదు గత కొంతకాలంగా ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజలకు అందుబాటులో లేకుండా కేవలం విందులు విలాసాల కోసమే తెగ టూర్లు తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి ఎక్కడున్నా ప్రజల వద్దకు రావాలని ఇక్కడ సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయని ఎమ్మెల్యే అందుబాటులోకి వచ్చి ప్రజలకు సేవ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ రాసి పోలీస్ అధికారికి అందజేశారు. ఇప్పటికే టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా కాంగ్రెస్ పార్టీలో కండువాలు మారుస్తున్న నేపథ్యంలో ఒక రకంగా మల్లారెడ్డి తిరిగి కాంగ్రెస్ లోకి వెళతాడనే ఊహాగానాల మధ్య అనుహయమైన రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కారు ఖాళీ అయిపోతున్నా ఈ సందర్భంలో మల్లారెడ్డి కారులోనే ఉంటాడ లేక బిజెపి జెండా కప్పుకుంటాడా అనే విషయాలపై తర్జన బర్జనలు జరుగుతున్నాయి ప్రసాద్ గౌడ్ అన్నారు. కచ్చితంగా మాజీ మంత్రి ప్రజల వద్దకు రావాలని ప్రజాసేవ చేయాలని ప్రజలు కోరుతున్నారని అదే విషయాన్ని కంప్లైంట్ రూపంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినట్టు ప్రసాద్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వం మారడం వల్ల తను చేసిన భూకబ్జాలు బయటపడడంతో తన యూనివర్సిటీల కాలేజీలు అక్రమాలు బయటపడి నిర్మాణాలు కూల్చివేతలు జరిగిన మల్లారెడ్డి అల్లుడు మరి రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి లపై భూకబ్జా ఆరోపణ నేపథ్యంలో పలు కేసులు నమోదైన విషయం తెలిసిందే అని కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ గౌడ్ అన్నారు. కేసులకు భయపడి గత కొన్ని రోజులుగా మా ఎమ్మెల్యే కనిపించడం లేదు అని అన్నారు. వారంలో ఆరు రోజులు ప్రజల వద్దనే ఉండే ఎమ్మెల్యే మల్లారెడ్డి అని ప్రసాద్ గౌడ్ అన్నారు. నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసి గెలిచిన ఆనందంలో టూర్లకు టూర్లు తిరిగివచ్చి ప్రజలకు కనపడకుండా పోయినాడు అని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి టిడిపిలోకి జంప్ అవుతున్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో మా ఎమ్మెల్యే మాకు కావాలి అంటూ వెతికి పెట్టండి అంటూ మల్లారెడ్డి అభిమాని పోలీసు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాడు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది

**కూకట్ పల్లి, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టోలో పెట్టిన నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల



క్రితం మంత్రివర్గ ఏర్పాటుచేసిన సమావేశంలో ఏకగ్రీవంగా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తీర్మానం చేశారు. దీనికి హర్షం వ్యక్తం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి రైతు బజార్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి అన్నారు. ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి రూ.2 లక్షల రుణమాఫీ చేయించడం ఇది చరిత్రలో సురిస్థిరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ వారికి ఇబ్బందులు తలెత్తినా ఆదుకునే ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అయినప్పటికీ కేసిఆర్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ నేతలు తరచూ విమర్శలు చేస్తూ ప్రజలకు దూరమవుతున్నారని, ఇక ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అసలైన నిరుపేదల కోసం పనిచేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసే కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలు ఉన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, గాలి బాలాజీ, అరవింద్ రెడ్డి, అప్పారావు, బాకీ, శివ చౌదరి, సంజీవ, రాజేందర్, రజిత, రేష్మ, జోజమ్మ, బండి సుధ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతిలేని శ్రీ చైతన్య పాఠశాలను మూసి వేయాలి

## - ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్
## - పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ నాయకుల ధర్నా
## - అధికారుల ఆదేశాలు బేఖాతరు.. యదేచ్ఛగా అడ్మిషన్లు
## - అసంపూర్తి నిర్మాణ భవనంలో తరగతుల నిర్వహణ

**యాచారం, జూన్ 24 (ప్రజాజ్యోతి):** కొత్తగా నెలకొల్పే ప్రైవేట్ పాఠశాల విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యాశాఖ ద్వారా అనుమతులు పొందాల్సి ఉండగా పైపెచ్చు అనుమతులు ఏవి లేకున్నా యదేచ్ఛగా తల్లిదండ్రులను మోసం చేసి అడ్మిషన్లు కొనసాగిస్తు తరగతులు నిర్వహించాలని చూస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చరణ్ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పే శ్రీ చైతన్య పాఠశాల ముందు సోమవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆ నాయకులు ధర్నా నిర్వహించారు. చరణ్ మాట్లాడుతూ.. అనుమతులు లేకున్నా ఇష్టారాజ్యాంగ నిబంధనలు అతిక్రమిస్తూ యాజమాన్యం అడ్మిషన్లు చేపడుతుందని అన్నారు. పాఠశాల భవనం ఇంకా నిర్మాణంలోనే కొనసాగుతుందని భవనానికి, పాఠశాలకు అనుమతులు లేవని ఈ విషయమై సంబంధిత విద్యాశాఖ అధికారి ఇంతకుముందే మీడియా ద్వారా బహిరంగ ప్రకటన చేశారని అన్నారు. పాఠశాలకు అనుమతులు లేవన్న ఆదేశాలను బేఖాతరు చేస్తూ యాజమాన్యం మళ్లీ యధావిధిగా అడ్మిషన్లను తరగతుల నిర్వహణను కొనసాగిస్తుందన్నారు. అటు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ యాజమాన్యం లక్షల్లో ఫీజులు వసూలు చేయాలని చూస్తుందని మరోవైపు అనుమతులు లేని భవనంలో తరగతుల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. తల్లిదండ్రులను మోసం చేసి అడ్మిషన్స్ తీసుకున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని




డిమాండ్ చేశారు. ఇకనైనా యాజమాన్యంపై డీఈవో చర్యలు తీసుకొని పాఠశాలను మూసివేయాలని కోరారు. ధర్నాలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వంశీ తరంగ్, ఉపాధ్యక్షులు విప్లవ్ కుమార్, శ్రీకాంత్ జిల్లా కమిటీ సభ్యులు లిఖిత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

## - పదోన్నతులు, బదిలీల్లో న్యాయం చేయాలి
## - టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్సింహా, అంజయ్య

**యాచారం, జూన్ 24 (ప్రజాజ్యోతి):** మండలంలోని పలు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ఆవరణలో ఉపాధ్యాయులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సల్వాల నర్సింహా, ప్రధాన కార్యదర్శి పి అంజయ్య మాట్లాడుతూ.. జిల్లాకి అదనంగా కేటాయించిన ఉపాధ్యాయ పోస్టులను సరిచేసి అన్ని జిల్లాల మాదిరిగానే పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని యుఎస్పిసి ఉద్యమ పంథాను ఎన్నుకున్న నేపథ్యంలో భాగంగా ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బదిలీలు పదోన్నతుల విషయంలో జిల్లా ఉపాధ్యాయులకు అన్యాయం జరగకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరారు. మాల్, కురుమిద్ద ,నందివనపర్తి, గున్గల్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు బొల్లిగుట్ట తండా ధర్మన్నగూడ, నల్లవెల్లి, మేడిపల్లి ఇతర ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.



# ఉపాధ్యాయులు రావడం లేదని విద్యార్థుల ఆందోళన

– ఉపాధ్యాయులు లేకుంటే మేము ఎలా చదవాలి



**గద్వాల్ (ప్రజాజ్యోతి )జూన్ 24:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నా ఉపాధ్యాయులు లేక బోధన సక్రమంగా సాగడం లేదని సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ఓబులోనిపల్లి గ్రామంలో.మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఓబులోనిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 100 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. 100 మంది విద్యార్థులకు హెచ్ఎంతో పాటు మరో ఉపాధ్యాయుడు ఉన్నారు.కొన్ని నెలలుగా హెచ్ఎం లీవ్ లోకి వెళ్లడంతో ఉన్న ఒక్క ఉపాధ్యాయుడితో గత విద్యా సంవత్సరం విద్యార్థుల చదువులు అంతంతే ముందుకు సాగినాయి.గతంలోనే ఉపాధ్యాయుల సమస్యల పై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పరిష్కారం కాలేదు.ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమై పదిరోజులు అయినా ఒక ఉపాధ్యాయుడితోనే పాఠాలు బోధిస్తున్నారు.ఆ ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకపోతే తమ పిల్లల చదువులు ఎలా సాగుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.పిల్లలు బడులు మానేసి పత్తి చేనులో పనికివెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీని విషయంలో పై అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్ ను కాపాడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**యాలాల్ జూన్ 24 ప్రజా జ్యోతి** ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన తాండూరు పట్టణంలో చోటుచేసుకుంది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% తాండూరు పట్టణం గ్రీన్ సీటీ కాలనీకి చెందిన వినోద్ కుమార్(35) కిరణా షాపుతో పాటు పాలిషింగ్ యూనిట్లు నడిపిస్తున్నాడు. సోమవారం సాయంత్రం లక్ష్మీనారాయణ పూర్ రోడ్డు మార్గం నుంచి తాండూరు పట్టణం వైపు వస్తున్న క్రమంలో ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలోకి రాగానే అదే సమయంలో తాండూరు నుంచి దౌల్తాబాద్ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టాడు. వినోద్ కుమార్ తలకు తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వినోద్ కుమార్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. కుటుంభీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 24(ప్రజా జ్యోతి):** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు సుమారుగా 250 వరకు పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలపై, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , వికలాంగుల శాఖ , జిల్లా పంచాయతి , మరియు ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వివిధ మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు.. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

– ఇద్దరు డ్రైవర్ల పైన కేసు నమోదు – వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి

**తాండూర్ జూన్ 24 ప్రజా జ్యోతి:–** ఏ విధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను కరణ్ కోట్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన విరాల ప్రకారం తాండూర్ మండలం వీర్శెటిపల్లి గ్రామ శివారులోని కాగ్నా నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు ఇద్దరు డ్రైవర్ల పైన కేసు నమోదు చేశామని ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు టిఎస్ 34 ఈ 4030 కాగా డ్రైవర్ జి నర్సిమయ్య, మరో ట్రాక్టర్ టిఎస్ 34 బిటిఆర్ 8430 దాని ట్రాలీ నెంబర్ టిఎస్ 34 టిఏ 6607 డ్రైవర్ యాలాల నరేష్ అనే ఇద్దరు వ్యక్తులు తెల్లవారుజామున ఎలాంటి అనుమతులు లేకుండా దొంగతనంగా కాగ్నా నది నుండి ఇసుకను తరలిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం ప్రకారం అక్కడికి చేరుకున్న పోలీసులు ట్రాక్టర్లను చెన్గేష్ పూర్ రైల్వే ట్రాక్ వద్ద పట్టుకొని కరణ్ కోట్ పోలీస్ స్టేషన్కు తరలించామని ఎస్సై వివరించారు. ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం బషీరాబాద్ మండల కాంగ్రెస్ శ్రేణులు





**బషీరాబాద్ జూన్ 24 ప్రజా జ్యోతి** రెండు లక్షల రుణమాఫీ రైతులకు ఒకేసారి చేయాలని కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చిత్రపటానికి సోమవారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌక్ నందు బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, జి మాధవరెడ్డి, వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శంకరప్ప,రాము నాయక్, ఈ సందర్భంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మాట ఇచ్చి మాట నిలబెట్టుకుందని ఇచ్చిన 6 గ్యారంటీల స్కీం లో నాలుగు స్కీములను అమలు చేయడం జరిగింది, సుమారు 47 లక్షల మంది రైతులకు 31 వేల కోట్లు ఏకకాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఆగస్టు 15న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాడు మాట తప్పకుండా మడప తిప్పకుండా కేబినెట్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి బషీరాబాద్ మండలం కాంగ్రెస్కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు మోసం చేసింది ఒక లక్ష రుణమాఫీ చేయాలంటే రెండు మూడు దఫాలు చేయడం జరిగింది అది కూడా రైతులకు మొత్తం చేయలేకపోయారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా రైతులకు రెండు లక్షల పైన ఒకే దపా రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ రాజ వర్ధన్ రెడ్డి, మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, శంకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం సార్, వెంకట్ రెడ్డి,శ్రీకాంత్, మహేందర్ రెడ్డి,శ్రావణ్ కుమార్, పవన్ ఠాకూర్, సిద్దు, శివ, బన్సీ హనుమంతు, నరేష్ చౌహన్, భీమయ్య, రాజు, మస్తాన్, మునీర్,నరేష్,రామ్ రెడ్డి, బసప్ప, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వచ్చిన నూతన ప్రధానోపాధ్యాయుని సన్మానించిన బిసి ఉద్యోగుల సంఘం



**దోమ జూన్ 24 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల కు పదోన్నతి పై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు ను జిల్లా బిసి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్,ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య,వెంకటయ్య, రాములు, ప్రకాశ్ ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 24(ప్రజా జ్యోతి):** పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. సోమవారం అమ్మ ఆదర్శ పాఠశాలలపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆ పాఠశాలలో చేపట్టిన పనులన్ని నాణ్యతతో కూడుకొని ఉండాలన్నారు. ప్రత్యేక ప్రాధాన్యతగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా 20 మంది విద్యార్థులకు ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. టాయిలెట్లకు నిరంతరం నీరు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల వివరాలను బ్లాక్ వారిగా, తరగతి వారిగా నంబర్లతో కూడుకున్న ఫోటోలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులైన త్రాగు నీరు, ట్యూబ్ లైట్స్ , ఫ్యాన్లు కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వర్షాలు కురిసే క్రమంలో పాఠశాల భవనాల పైన నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ చెత్తా చెదారాన్ని తొలగించేందుకు వీలుగా నిచ్చెనలు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలను సందర్శించి పాఠశాలల తీరుతెన్నులను గమనించి కావలసిన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో చేపట్టిన పనులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. పిల్లల కోసం పని చేస్తున్న క్రమంలో మనకు వచ్చిన మంచి అవకాశాన్ని గర్వమైన అనుభూతిని పొందాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి శుక్రవారం పాఠశాలపై సమీక్ష నిర్వహిస్తానని, అధికారులు పాఠశాలల పూర్తి సమాచారంతో సంసిద్ధంగా ఉ ఒడాలని కలెక్టర్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఆంగ్లమాధ్యంలో పరీక్షలు రాయనున్నట్లు దీనికి అనుగుణంగా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించి విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదునిస్తూ జిల్లాలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, ప్రత్యేక అధికారులు ఆర్ అండ్ బి ఆర్ అండ్ బి ఇఇ లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఉమేష్, మండల ప్రత్యేక అధికారులు రామ్ రెడ్డి, దీపా రెడ్డి, మల్లేశం, బాబు మోజెస్, జ్ఞానేశ్వర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు అందించాలి

### – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 24(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం అందిస్తున్న రుణాల ఆధారంగా మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహిళా శక్తి కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా గ్రామీణాభివృద్ధి సిబ్బంది ఏపీఎం, సీసీలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 2024 25 సంవత్సరం కింద చేపట్టాల్సిన 14 రకాల పథకాలపై మహిళల్లో అవగాహన కల్పించి లబ్ధిదారులు ఎంపికపై శనివారంలోగా కసరత్తు చేపట్టాలన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా 2024- 25 కు సంబంధించి 9722 యూనిట్లకు 11354 లక్షల రూపాయల రుణాలకు గ్రౌండింగ్ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 14 రకాల నాలుగు రకాల పథకాలలో భాగంగా పెరటి కోళ్ల పెంపకం, మండల స్థాయిలో క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సామూహిక పప్పు ధాన్యాల సేకరణ, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర యూనిట్ ల ఏర్పాటుకై ముందుకు వచ్చే మహిళలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, డిపిఎంలో రామమూర్తి, శ్రీనివాస్, వీరయ్య , నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, జూన్ 24(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నము శ్రీనివాస్ రెడ్డి ని ఇటీవలే జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతిక్ జైన్ సోమవారం జిల్లా కోర్టు సముదాయంలోని తన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఉన్నారు.



## మీసేవ కేంద్రాలలో అధికంగా రుసుము వసూలు చేస్తే చర్యలు

### – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి జూన్ 24 (ప్రజా జ్యోతి):** మీసేవ కేంద్రాలలో అధిక డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్చరించారు. సోమవారం వికారాబాద్ జిల్లా మార్పల్లి మండలం లో మీ సేవ నిర్వాహకులు నిర్దేశించిన రుసుము కంటే ప్రజలతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజావాణి లో పిర్యాదు అందగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెంటనే సంబంధిత మీసేవ నిర్వాహకులకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు. షో కాజ్ నోటీసులు జారీ చేయడం తో పాటు జిల్లా లోని మీ సేవ కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన రుసుమునే మాత్రమే వసూలు చేయాలనీ, ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశించారు.

## 14 వ వార్డులో నీటి కష్టాలను తీరుస్తున్న కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి





**పరిగి, జూన్ 24 : (ప్రజా జ్యోతి)** పరిగి మున్సిపల్ పరిధిలో ని 14 వ వార్డు కాలనీలో కొన్ని రోజుల నుంచి నీటి సమస్య ఏర్పడింది. ఉన్న బోర్లలో నీరు సరిగా రాకపోవడం వలన కాలనీ వాసులు ఇబ్బందికి గురైనారు. మున్సిపల్ ద్వారా ఏర్పాటు చేసిన బోరు నీరు కొన్ని గృహాలకు నీటి సరఫరా చేయడంతో కొద్ది వరకు సమస్య తీరింది. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ మరియు బ్లాక్ కావడంతో కాలనీలోని చాలా గృహాలకు నీళ్లు సరఫరా కావడం లేదని, దీనిపై కౌన్సిలర్ మీర్ తాహిర్ అలి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నీటి ఎద్దడిని తీర్చడానికి తన వంతు కృషి చేస్తున్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సిడిపిఓ కాంతారావు




**మోమిన్ పేట్ జూన్24 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని దుర్గం చెరువు అంగన్వాడి కేంద్రాన్ని సిడిపిఓ కాంతారావు సోమవారం నాడు తనిఖీ చేశారు. అంగన్వాడి పిల్లలకు సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నరు. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని వర్షాకాలం కాబట్టి పిల్లలకు సరైన సమయానికి భోజనం పెట్టాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రంకు వచ్చి పోషకాహారం భోజనం తిని వెలాలని పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవాలని రొండో సెంటర్ లో కూడా ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనిఅన్నారు. అంగన్వాడి సెంటర్లో రిజిస్టర్ లను పరిశీలించరు. అంగన్వాడి టీచర్లు రాములమ్మ మంగమ్మ, ఆయమ్మ లక్ష్మి, అనసూయ ఉన్నారు.

## మోమిన్ పేట్ మండల్ దుర్గం చెరువు గ్రామ పాఠశాలలో పాము

### – గమనించిన పల్లె బాలయ్య

**మోమిన్ పేట్ జూన్ 24( ప్రజా జ్యోతి )** ప్రాథమిక పాఠశాల రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు ఉండడం వలన పాములు దిరుగుతున్నాయి స్కూల్ అవర్ణం చుట్టూ పిల్లలు ఆడుకుంటారు అధికారులు పట్టించుకోవాలని చెప్పారుపాఠశాల చుట్టూ శుభ్రం చేపించాలని చెప్పడం జరిగింది గతంలో స్కూల్లో కి కూడా రావడం జరిగిందని చెప్పడం జరిగింది అధికారులు పాఠశాల చుట్టూ చెట్లను గ్రామస్తులచే తీపించాలని చెప్పడం జరిగింది.



# ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన నాయకులు



**చేర్యాల ప్రజాజ్యోతి :** జనగామ ఎమ్మెల్యే , బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా రాజేశ్వర్ రెడ్డి విదేశీ అమెరికా పర్యటన ముగించుకుని శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు చేర్యాల మండల ప్రాంతానికి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోకొంగరీ గిరిధర్ ,ఎల్లారెడ్డి,బాల్ నర్సయ్య,బుచ్చిరెడ్డి,శివగారి అంజయ్య, శ్రీనివాస్,సాయి కిరణ్ పలువురు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలి



**చిన్నకోడూర్,జూన్24(ప్రజాజ్యోతి):** అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేసి వెంటనే హామీలను నెరవేర్చాలి. దళిత బహుజన ఫ్రంట్ జిల్లా నాయకులు భీమ్ శేఖర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్లి లో ఎస్సీ ,ఎస్టీ డిక్లరేషన్ అమలు చేస్తామని ఎన్నికల మ్యని పేస్టులో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బందు పథకం స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని 12 లక్షలకు పెంచి అమలు చేస్తామన్న హామీ హామీగా నే మిగిలిపోతుందన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకానికి మార్గదర్శకులను రూపొందించి వెంటనే అమలు చేయాలి. దళిత బహుజన ఫ్రంట్ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.లేని పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# స్ప్రైట్ ఆగ్రో లిమిటెడ్ రైట్స్ ఇష్యూ ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** అగ్రికల్చర్, కాంటాక్ట్ ఫార్మింగ్, గ్రీన్ హౌస్ టెక్నాలజీ వ్యాపార దిగ్గజం స్ప్రైట్ ఆగ్రో లిమిటెడ్ రూ.44.87 కోట్ల రైట్స్ ఇష్యూను ఈనెల 24న సబ్స్క్రిప్షన్ కోసం ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలతో సహా కంపెనీ విస్తరణ ప్రణాళికలకు నిధులు సమకూరుస్తాయన్నారు. ఆన్–మార్కెట్ హక్కుల ఉపసంహారణకు జూలై 8న చివరి తేదీ అని తెలిపారు.

# ఫ్లై ఓవర్ పనుల పరిశీలన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని పనామా వద్ద నూతనంగా జరుగుతున్న ఫ్లైఓవర్ పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ చింతలకుంట పై ఎలక్ట్రానిక్ దాటాక 150 మీటర్ల అనంతరం ఇట్టి ఫ్లైఓవర్ ప్రారంభం అయి సుష్మ జంక్షన్ ఇవతల వరకు ముగుస్తుంది అని తెలిపారు. దాదాపు 850 మీటర్ల మేర ఫ్లైఓవర్ నిర్మాణం చెప్పటడం జరుగుతుంది అని తెలిపారు. ఇట్టి ఫ్లైఓవర్ సకాలంలో పూర్తి అయితే ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని తెలిపారు. అలాగే చంపాపేట డి మార్ట్ దగ్గర ఒక ఫ్లై ఓవర్,బి.ఎన్.రెడ్డి.నగర్ సర్కిల్ వద్ద మరో ఫ్లైఓవర్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే ప్రధాన ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రదేశాల్లో ఫ్లైఓవర్లు,అండర్ పాస్ లు నిర్మించి తీవ్రమైన ట్రాఫిక్ సమస్యల నుంచి ప్రజలకు విముక్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ,భద్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

– నిరుద్యోగ యువత కోసం మా పోరాటం ఆగదు

– యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై టి జి పి ఎస్ సి ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈసందర్భంగా బీజేవైఎం నాయాకులపై ప్రభుత్వ చేసిన దాడులను వ్యతిరేకిస్తూ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం బీజేవైఎం నాయకులు వంశీ యాదవ్ మరియు బుక్క ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ళ మహేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్న బీజేవైఎం నాయకులు పైన దాడులను ఖండించడం జరిగింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏవైతే హామీలు ఇచ్చారో ఆ హామీలను తక్షణమే నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు చేసిందేమీ లేదు అదే ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తునారు అన్ని దీనికి ప్రాయశ్చిత్తంగా తెలంగాణ ప్రజలు త్వరలో బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా అన్నారు . బీజేవైఎం డిమాండ్స్ వెంటనే అమలు చేయాలని కోరారు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో నూరు శాతం క్వాలిపై చేయాలి.. గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి.. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప అధ్యక్షులు శ్రీను యాదవ్, సిద్ధు, ప్రదీప్, నర్సింగ్, నర్సింగ్, సాయి, చుక్క ప్రకాష్, ప్రశాంత్, సురేష్, చిన్న, స్వామి, మహేష్, ఆనంద్, వీరేందర్, శ్రీను నాయక్, రాహుల్, శివ, క్యామా శ్రీకాంత్, హరీష్, వినేయ్ కుమార్, మల్లికార్జున్, ప్రవణ్, పవన్, వరుణ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఈనెల 26న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్

– ఏబీవీపీ బందుకు సహకరించాలి – కూకట్‌పల్లి జిల్లా కన్వీనర్ ప్రతీక్ గౌడ్



**కూకట్ పల్లి, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్న ఇంతవరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వ సిగ్గుచేటు అని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ప్రతీక్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యవస్థను విధ్వంసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలు శిథిల అవస్థకు గురి అయిన పట్టించుకోని పరిస్థితి నెలకొంది అని అన్నారు. దీనిని అదునుగా చేసుకున్న ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి లక్షలు ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నాయి. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిద్రమబ్బు నుంచి మేల్కొని విద్యా వ్యవస్థను పట్టించుకోని విద్యార్థులను పట్టించుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందిని అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జూన్ 26న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలలకు ఏబీవీపీ బందుకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.

**డిమాండ్స్:**

1. ప్రభుత్వ గుర్తింపు మరియు నిబంధనలను పాటించినటువంటి పాఠశాలల పైన కఠిన చర్యలు తీసుకోవాలి.
2. ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి.
3. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షలు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. 4. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి. 5. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డీఈవో మరియు ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. 6. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో జరుగుతున్న అవకతవకలపై వెంటనే విచారణ జరిపి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి.

# ఉపాధ్యాయ బదిలీలను వెంటనే చేపట్టండి

**కేశంపేట జూన్ 24 (ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయుల బదిలీలను రాష్ట్రవ్యాప్తంగా ఏ విధంగా నిర్వహిస్తున్నారో రంగారెడ్డి జిల్లాలో కూడా అదే విధంగా ఉండాలని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు రామ్మోహన్ సోమవారం రెవిన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లాలో అవసరం ఉన్న కంటే ఎక్కువ మంది ఉపాధ్యాయులు బదిలీలి జిల్లాకు వస్తున్నాడంట ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చొరవచూపి అదనంగా వచ్చిన ఉపాధ్యాయులను వెంటనే వారి పాత జిల్లాలకు పంపించాలని పేర్కొన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలతోపాటు ప్రమోషన్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఉపాధ్యాయులు ప్రకాష్ ,శ్యామలాదేవి,అనిత పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### - కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



బాలానగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం సోమవారం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో బోయినపల్లికి చెందిన శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ వారి సౌజన్యంతో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. మెడికల్ హెల్త్ క్యాంప్ ను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఏర్పాటు చేయించారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి డివిజన్ లోని ప్రతివారం బస్తీలలో వారం నుండి పది రోజులకు ఒకసారి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన బిపి, షుగర్ థైరాయిడ్, కంటి వివిధ రకాల వంటి సమస్యలను పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైతే చికిత్స కూడా చేపించే ఏర్పాట్లు చేయించడం జరుగుతుందని, కాబట్టి ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర హాస్పిటల్ ప్రతినిధి సునీల్, శశి, బాగయ్య, సురేందర్ నాయుడు, సలావుద్దీన్, బాలమణి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలోపై అంతస్తులో భవన నిర్మాణం ప్రారంభం

### - కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



బాలానగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నిధులు మంజూరు చేసిన నిధులతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన పైఅంతస్తు భవనాన్ని సోమవారం స్టాండింగ్ కమిటీ సభ్యులు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి నూతన పైఅంతస్తు భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు అరుణ, జ్యోతి, సత్యమ్మ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మందడి సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ మ్మద్ ఖాజా, స్థానిక నాయకులు పంజా రాంచందర్ ముదిరాజ్, ఎడ్ల ప్రభాకర్, పాశం కృష్ణా యాదవ్, ఎడ్ల కవిత, పొట్ల శంకర్ గౌడ్, సభాపతి రెడ్డి, సదానంద్, భాష్యయ్య, ఎడ్ల అశోక్, ఎడ్ల శ్యామ్, మల్లేష్ గౌడ్, కావలి రవీందర్, లత, థెరిసా, రాణి, నాయకులు రత్నం, ఎలిజాల యాదగిరి, రంగంపేట్ శ్రీనివాస్, బాజని నాగేందర్, ఆదిముల్లా నగేష్, మహమ్మద్ బాబా, మహేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, శశి, బాలేష్, అమర్ సింగ్, గౌతమ్, మానేపల్లి రాము, మహమ్మద్ సోఫీ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 24 మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ మస్త ప్రభాకర్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ క్రాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, సొసైటి చైర్మన్లు,ఆయా శాఖల మండల, డివిజన్ స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

## సంఘటితంగా సింగరేణికి కాపాడుకోవాలి

### - శ్రావణి పల్లి గనిని సింగరేణికే అప్పగించాలి
### - ఐఎన్టియూసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి



గోదావరిఖని , జూన్ 24 (ప్రజాజ్యోతి) సింగరేణి ప్రైవేట్ పరం కాకుండా రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు సంఘటితంగా కాపాడుకోవాలని ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పోగుల ధర్మపురి విజ్ఞప్తి చేశారు. సోమవారం గోదావరిఖని జన భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2015లో ఎం ఎన్ డి ఆర్ చట్టానికి మద్దతు తెలిపిన బి ఆర్ ఎస్ ఇపుడు మాటమార్చి ప్రవేటీకరణకు వ్యతిరేకంగా మాట్లాడటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ,టిబిజికే ఎస్ నాయకులు సింగరేణి ప్రైవేటీకరణ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. పర్యావరణ పరిరక్షణ కోసమే అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఎం ఎం డి ఆర్ చట్టాన్ని తీసుకొచ్చినప్పటికి బిజెపి ప్రభుత్వం మాత్రం బొగ్గు గనులను ప్రైవేటుపరం చేసేందుకు పావులు కదుపుతుందని విమర్శించారు. ఇప్పటికే సింగరేణి కార్మికుల సంఖ్య తగ్గిపోయిందని, 2032 వరకు మరిన్ని భూగర్భ గనులు, ఓసీపీలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సింగరేణి ప్రైవేటుపరమైతే ఈ ప్రాంత అభివృద్ధి కుంటుపడుతుందని వాపోయారు.ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు సంఘటితం కావాలని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి సింగరేణిని కాపాడుకోవాలని ధర్మపురి విజ్ఞప్తి చేశారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు సదానందం, సత్యనారాయణ ,వికాస్ ,జగన్, రాజయ్య పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### - మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యెలమోని స్వప్న
### - జిల్లా కలెక్టరేట్ వద్ద కార్మికుల యూనియన్, సిఐటియు ధర్నా
### - సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామనడంతో ధర్నా విరమణ



ఇబ్రహీంపట్నం, జూన్ 24 (ప్రజాజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కలెక్టర్ బయటికి వచ్చి తమ సమస్యలు వినాలని కార్మికులు పట్టుబడడంతో అప్పటికే కలెక్టర్ కారు వెళ్లిపోవడంతో కార్మికులంతా గేటుకు అడ్డంగా కూర్చుని నిరసన వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కు వినతి అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో కార్మికులు ధర్నా ను విరమించారు. మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యెలమోని స్వప్న మాట్లాడుతూ..నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో కార్మికులు అప్పులు చేసి వంట వండుతున్నారని దీంతో కార్మికులు అప్పుల పాలు కాక తప్పడం లేదన్నారు. రాష్ట్ర మంతటా గృహ లక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్.రు 500 లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని ఈ క్రమంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్ ను సబ్సిడీ కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ 10 వేల వేతనం అమలు చెయ్యాలన్నారు. పెండింగ్ బిల్లులు రాని క్రమంలో వంట బందుపెట్టి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు డి కిషన్, పోచమోని కృష్ణ, ఇ నర్సింహ, బట్టి బాలరాజు, శ్రీను, జిల్లా అధ్యక్షురాలు అలివేల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ స%శీ%గ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 24. ప్రజావాణి లో వివిధ మండలాలల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయా మండల అధికారులు, డివిజనల్ అధికారుల నుండి దృశ్య మాధ్యమం ద్వారా తక్షణ పరిష్కారాన్ని మార్గం సుగమం చేస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తరువాత సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న కలెక్టర్ కు నేరుగా వినతులు అందిస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో కలెక్టరేట్ కిటకిట లాడింది. మొదటిసారిగా ఫిర్యాదును ఆన్ లైన్ లో నమోదు చేసుకుని నెంబరు ఇచ్చిన మీదటే ఫిర్యాదీదారులు తమ వినతులను కలెక్టర్ కు అందజేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ 105 వినతులను స్వీకరించారు. ప్రధానంగా విద్య,వైద్య, బిసి,గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, ఆపద్బాంధు , మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర అంశాలకు సంబంధించి ఫిర్యాదులు అందాయి. అట్టి ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ పరిష్కరించవలసినదిగా ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వినతులను దృశ్య మాధ్యమం ద్వారా స ఫిర్యాదీదారుని సమస్యను వివరిస్తూ పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకసారి సమస్య పరిష్కార నిమిత్తం వచ్చిన ఫిర్యాదీదారుడు తిరిగి మరల రాకూడని విధంగా పరిష్కారము లేదా సహేతుక కారణం తెలపాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రజావాణిలో ఇప్పటి వరకు 4,300 వినతులు పెండింగులో ఉన్నాయని, అందులో కొన్ని ఓపరిష్కరించినా ఆన్ లైన్ లో అప్డేట్ చేయకపోవడం వల్ల పెండింగ్ కనిపిస్తున్నాయని అన్నారు. అందరు అధికారులకు లాగిన్,పాస్వర్డ్ లు అందించామని, ప్రజావాణి తో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరింపదగినవి వెంటనే పరిశీలించాలని, లేని వాటికి తగు ప్రత్యామ్నాయ మార్గం ఫిర్యాదీదారునికి తెలపాలన్నారు. ఫిర్యాదులపై నేటి నుండి ప్రత్యేక దృష్టిపెట్టి మండల స్థాయి తహసీల్దార్లు రోజు 25 నుండి 30, ఆర్డీఓ లు రోజు వంద చొప్పున ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ నీటి కుళాయిల సర్వే సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఉదయం ఆర్డీఓ లు, తహసీల్దార్లతో ప్రజావాణి అర్థవంతంగా నిర్వహించుటపై కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ చందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.